755) దేసాళం / సావేరి

ప॥ తనసామ్మిడేరించక తా మానీనా । పెనగుచు నేమూరకే బిగిసేముగాక ॥

చ॥ భూమితో బ్రపంచమెల్ల బుట్టించిన దేవుడు । ఆమీదిపారుపత్యాన కందుకోపడా ।
నామమాత్రజీవులము నడుమంతరాల వచ్చి । నేము గర్తలమనుచు నిక్కేముగాక ॥

చ॥ యెనలేక యెదిరికి ఇనుమడిచేవారికి । తనతగర మడువ దడవయ్యీనా ।
గునిసి సంసారపుకొండనే మోచేనంటా । తినికేమిదియు వట్టి దీమసముగాక ॥

చ॥ చిత్తములో నున్నట్టి శ్రీవేంకటేశ్వరుడు । మత్తిల్లి నను గావక మానబొయ్యీనా ।
కొత్తగా నీతని నేడు కొలిచేమనుచు నేము । తత్తరపుస్వతంత్రాన దగిలేముగాక ॥